జగన్‌తోనే నిరుపేదల జీవితాల్లో వెలుగులు

రాపూరు: రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి జరగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు నెల్లూరు రవీంద్రారెడ్డి తెలిపారు. గిలకపాడు సచివాలయంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ సింధూజ, వైస్ ఎంపీపీ పెంచల రెడ్డి, పంగిలిపురం సర్పంచ్ జగదీష్, ఉప సర్పంచ్ కామాక్షయ్య, నాయకులు చిన్నవెంకురెడ్డి, విజయ్, శశిరెడ్డి, రమణారెడ్డి, పిచ్చిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, లీలామోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ లబ్ధి

వెంకటగిరి రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబమూ లబ్ధి పొందిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాల్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. సోమసానిగుంట పంచాయతీలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, నేతలు తిరుమల, వేణు రెడ్డి, సుదర్శనరెడ్డి, బాబు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి జగన్ సుపరిపాలన అవసరం

పెళ్లకూరు: రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సేవలు రాష్ట్రానికి అవసరమని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి తెలిపారు. పుల్లూరులో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశా రు. జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, ఎంపీడీవో సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వెంకటరత్నం, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు, సర్పంచ్‌లు రాంబాబు, శ్రీనివాసులు రెడ్డి, నేతలు జితేంద్ర, బాలు పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండాయని సర్పంచ్ వరప్రసాద్‌రాజు తెలిపారు. మండలంలోని లింగసముద్రం సచివాలయంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో పురుషోత్తంశివకుమార్, నేతలు కె.వెంకటసుబ్బరాజు, వై.వెంకటసుబ్బరాజు, డి.వెంకటేశ్వర్లు, డి.బాలకృష్ణమరాజు, వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వెంకటరెడ్డిపాళెంలో ...

ఓజిలి: మండలంలోని వెంకటరెడ్డిపాళెంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ హరనాథ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు బట్టా పృథ్వీకుమార్ యాదవ్, సర్పంచ్ కొండూరు ప్రభాకర్‌రాజు, ఈఓపీఆర్డీ మోహన్, వీఆర్వో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు సిరాజ్‌బాషా, ధరణి పాల్గొన్నారు.

వేణుంబాకంలో మా నమ్మకం నువ్వే జగన్

దొరవారిసత్రం : వేణుంబాకం గ్రామ సచివాలయం పరిధిలో గురువారం మా నమ్మకం నువ్వే జగన్, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి అధికారులు తెలియజేశారు. ఎంపీడీవో రఘురామయ్య, ఎంపీటీసీ మస్తాన్, కోఆప్షన్ సభ్యుడు మౌలా పాల్గొన్నారు.



వెంకటగిరి: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ నక్కా భానుప్రియ

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

నాయుడుపేట టౌన్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ షాజహాన్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని లోతువానిగుంట సచివాలయం వద్ద గురువారం సాయంత్రం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు గిరి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

నాయుడుపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని, ఆయనను మరోసారి సీఎంను చేసుకుందామని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. పూదూరు గ్రామ సచివాలయం వద్ద గురువారం సాయంత్రం ఏపీకీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం రూరల్ జేసీఎస్ కన్వీనర్ ఓ కిషోర్ యాదవ్, సర్పంచ్ ఎం సుమతి, ఎంపీటీసీ కే నరసమ్మ, ఓసూరు అల్లెయ్య పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే మళ్లీ జగనే రావాలి

చిల్లకూరు : రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రావాలని చిల్లకూరు జెడ్పీటీసీ మన్నెం శీనయ్య తెలిపారు. ఓడూరు సచివాలయంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కీన్వనర్ వెదనపర్తి మనోజ్‌రెడ్డి, నాయకులు గురవయ్య, రమణయ్య, ఎంపీడీవో వెంకటసూర్య సాయి, పంచాయతీ కార్యదర్శి జమీర్‌బాషా, వీఆర్వో సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పేదల కళ్లల్లో సంక్షేమ కాంతులు

బాలాయపల్లి(దక్కిలి) : సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో పేదల కళ్లల్లో సంక్షేమ కాంతులు కనిపిస్తున్నాయని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బాబిచౌదరి తెలిపారు. నిండలి సచివాలయంలో గురువారం ఏపీకీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ వానా పార్వతి, నిండలి, కడగుంట సర్పంచులు కృష్ణయ్య, అంకయ్య, కొండూరు రత్నంరాజు, వై చెంచు కృష్ణయ్య, కె.మునీష్‌నాయుడు, సుధాకర్‌రాజు, బీ చెంచయ్య, బీ రాజేంద్ర ప్రసాద్, గంగయ్య, ఈశ్వరయ్య, రంగనాథం, ఎస్ సురేష్ పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

దక్కిలి: పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ గోను రాజశేఖర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సంగనపల్లి సచివాలయంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ఆర్ చిరంజీవి, నాయకులు వి.శ్రీనివాసులు, ఎం.నారాయణరెడ్డి, ఎం.శ్రీనివాసులు, భక్తవత్సలం, నాగభూషణంరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ రావాలి

కోట: మండలంలోని కొత్తపట్నం సచివాలయం పరిధిలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మొబీన్‌బాష, సర్పంచ్ తిరుపాలయ్య, ఉప సర్పంచ్ ప్రసాద్‌గౌడ్, వైస్ ఎంపీపీ శేషయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజలు లబ్ధి

సైదాపురం(వెంకటగిరి) : ప్రజలు పూర్తి స్థాయిలో ప్రభుత్వ పథకాల్లో లబ్ధి పొందుతున్నారని వెంకటగిరి మున్సిపల్ చైర్ పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని 22వ వార్డులో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతుశారద, వైస్ చైర్మన్ బాలయ్య, కౌన్సిలర్లు కల్లు మల్లీశ్వరి, పి.లక్ష్మి, వహీద, ఎంఏ నారాయణ, శ్రీనివాసులు, నాయకులు కల్లు సతీష్‌కుమార్, సీహెచ్ మురళీ పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పథకాలు

వాకాడు : పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక నాయకుడు జగన్ అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి తెలిపారు. తిరుమూరు గ్రామ సచివాయం వద్ద గురువారం ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచి అనిల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కొడవలూరు దామోదర్ రెడ్డి, రౌతు రామకృష్ణ, భాస్కర్‌రెడ్డి, కోటిరెడ్డి, వాకాటి నాగభూషణమ్మ, సుధాకర్‌నాయుడు, రవి, రవీంద్ర పాల్గొన్నారు.

విందూరులో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే

గూడూరు రూరల్ : విందూరు గ్రామ సచివాలయం పరిధిలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే బోర్డును ఎంపీడీఓ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. జేసీఎస్ కన్వీనర్ శ్రీహరి, నాయకులు శంకరరెడ్డి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గూడూరు పట్టణంలోని తూర్పువీధి సచివాలయ పరిధిలోనూ ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు.

సంక్షేమ పథకాలతోనే పేదల అభ్యున్నతి

చిట్టమూరు : రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే పేద ప్రజల అభ్యున్నతి సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని మల్లాం గ్రామంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ రాజారెడ్డి, జెడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, వైస్ ఎంపీపీ బద్దిగ వెంకటరమణయ్య, నాయకులు దువ్వూరు శేషురెడ్డి, గోపాల్‌రెడ్డి, చెన్నారెడ్డి బాబురెడ్డి పాల్గొన్నారు.



పెళ్లకూరు: సీఎం జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



వెంకటగిరి రూరల్ : సోమసానిగుంట సచివాలయంలో బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు



చిల్లకూరు: ఓడూరులో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ, నాయకులు



రాపూరు: వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న దయాకర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి



కోట: ప్రభుత్వ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



ఓజిలి: ప్రచారబోర్డును ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ హరనాథ్‌రెడ్డి



వాకాడు : ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో నేతలు



నాయుడుపేట టౌన్ : సంక్షేమ పథకాల బుక్‌లెట్లను ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు



సెదాపురం: బోర్డును ఆవిష్కరించిన నేతలు



దొరవారిసత్రం : వేణుంబాకంలో..



గూడూరు రూరల్ : బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు



చిట్టమూరు: వలంటీర్లకు కిట్ల పంపిణీ



నాయుడుపేట : పథకాల బుక్‌లెట్ల అందజేత

క్లుప్తంగా

డీవీ సత్రంలో వర్షం

దొరవారిసత్రం : మండలంలో నాలుగు రోజులుగా వర్షం కురుస్తోంది. దీంతో చెరువుల్లోకి నీరు చేరుతోంది. గ్రామాల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. నెలబల్లి, నేలపట్టు, మైలాంగం, అక్కరపాక, ఎస్ఎం అగ్రహారం, ఏకొల్లు, వేణుంబాకం తదితర గ్రామాల్లోని చెరువుల్లోకి నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బ్యారేజ్‌కు చేరిన వరద నీరు



వాకాడు బ్యారేజ్

వాకాడు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా నాలుగు రోజులుగా మండలంలో ఎడ తెరిపి లేని వర్షం కురుస్తోంది. దీంతో వాకాడులోని వైఎస్సార్ స్వర్ణముఖి బ్యారేజ్‌కు భారీగా వరద నీరు చేరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. బ్యారేజ్ నుంచి వచ్చే వరద నీటిని తూపిలి సప్లయి చానల్ ద్వారా ఆయకట్టు చెరువులకు వదులుతున్నారు. ప్రస్తుతం బ్యారేజ్‌లో 35 ఎంసీఎఫ్‌టీల వరద నీరు నిల్వ ఉంది. 450 క్యూసెక్కుల వరద నీటిని చెరువులకు విడుదల చేశారు.

కండలేరులో 11.142 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 11.142 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వరద కాలువ నుంచి జలాశయానికి 300 క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లో లెవల్ స్లూయిజ్‌కు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉత్తీర్ణత శాతం పెంచాలి

పెళ్లకూరు: వచ్చే ఏడాది జరిగే వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ ఉత్తీర్ణత అయ్యేలా బోధన చేయాలని ఎంఈవో శంకరయ్య ఆదేశించారు. ఆయన గురువారం తాళ్వాయిపాడు, పెళ్లకూరు పాఠశాలలను తనిఖీ చేశారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేపట్టాలన్నారు. పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని సూచించారు. అనంతరం పెళ్లకూరులోని ప్రయివేట్ పాఠశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు దొరస్వామి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వృద్ధులకు చేయూత



వృద్ధులకు బియ్యం తదితర వస్తువులు అందజేస్తున్న దాతలు

నాయుడుపేట టౌన్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్న మేరీ ఆశ్రమంలోని వృద్ధులకు గురువారం వలంటీర్ అల్లా సాధిక్ బియ్యం బస్తా, పండ్లు, తదితర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సునిత, బెన్ని, వలంటీర్లు ప్రసాద్, సాయికృష్ణ, వీ హర్ష, పీ వెంకయ్య, అల్లా సాఫీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

సైదాపురం: రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని ఏవో హైమావతి కోరారు. ఆమె గురువారం స్థానిక రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ బోరు ఉన్న రైతులు తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలన్నారు. వరికి బదులుగా పెసర, నువ్వులు, వేరుశనగ పంటలను వేసుకుంటే తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు. బోరు కింద వరి సాగు చేయాలనుకునేవారు ఆర్ఎన్ఆర్ 15048, ఎన్ఎల్ఆర్ 34449 రకాలను సాగు చేసుకోవాలని సూచించారు.

ఘనంగా సత్యసాయిబాబా జయంతి



సత్యసాయిబాబా చిత్రపటంతో నగరోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

నాయుడుపేట టౌన్ : భగవాన్ సత్యసాయిబాబా జయంతిని గురువారం పిల్లారిగుడి సమీపంలో ఉన్న సత్యసాయి మందిరంలో ఘనంగా నిర్వహించారు. సత్యసాయి సేవ సమితి సభ్యులు, మహిళలు భక్తి గీతాలు ఆలపిస్తూ పట్టణంలో స్వామి వారి చిత్ర పటాన్ని ఊరేగించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం సత్య సాయిబాబా మందిరం వద్ద నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. రాత్రి ఊంజల్ సేవ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి.

పక్కాగా కుల గణన చేపట్టాలి

నాయుడుపేట టౌన్ : కుల గణనను పక్కాగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 13 సచివాలయాల వద్ద గురువారం అడ్మిన్లు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో సమావేశమయ్యారు. కుటుంబాల పూర్తి వివరాలను సేకరించి వలంటీర్ల సెల్ ఫోన్లలో పొందుపరిచిన యాప్‌లో నమోదు చేయాలన్నారు. కుల గణన చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సైదాపురం: కుల గణనను పక్కాగా నిర్వహించాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ కోరారు. ఆయన గురువారం అనంతమడుగు గ్రామ సచివాలయంలో సిబ్బంది, వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటరమణయ్య, కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: కుల గణనను పక్కాగా చేపట్టాలని కడివేడు పంచాయతీ కార్యదర్శి దిలీప్ తెలిపారు. కడివేడు సచివాలయంలో గురువారం కుల గణనపై తిమ్మనగారిపాళెం, కమ్మవారిపాళెం, కడివేడు పంచాయతీలకు చెందిన వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి కుల గణనను సక్రమంగా చేపట్టాలన్నారు.

ఆటో బోల్తాపడి ఒకరికి తీవ్ర గాయాలు

చిల్లకూరు : మండలంలోని బూదనం సమీపంలో గురువారం ఆటో బోల్తా పడి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. ఓజిలికి చెందిన ఆటో ముగ్గురు ప్రయాణికులతో గూడూరు నుంచి బయలుదేరింది. బూదనం టోల్ ప్లాజా సమీపంలో ఆటో అదుపు తప్పి గుంతలోకి బోల్తా పడింది. దీంతో గురవమ్మ తీవ్రంగా గాయపడింది. ఆమెను హై వే అంబులెన్స్ ద్వారా గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గుంతలో బోల్తా పడిన ఆటో

తెప్పపై ఆండాళ్ జల విహారం

నారాయణవనం: శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ కార్తీక తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం రాత్రి ఆండాళ్ (గోదాదేవి) అమ్మవారు పద్మసరస్సులో తెప్పపై విహారం చేస్తూ భక్తులను కటాక్షించారు. ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోదాదేవికి స్నపన తిరుమంజనం చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవర్లను విశేషంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువుదీర్చి ఊరేగింపుగా పద్మసరస్సు వద్దకు తీసుకువచ్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన తెప్పపై అధిష్టింపజేశారు. తదుపరి అమ్మవారు తెప్పపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఆలయానికి చేరుకున్న అమ్మవారికి ఆస్థానం, అనంతరం ఏకాంత సేవను నిర్వహించారు. ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో పార్థసారథి, ఆలయ అధికారి నాగరాజు, భద్రతా జమేదార్ రాజశేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. మూడో రోజు శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేతంగా కల్యాణ వెంకటేశ్వరస్వామి తెప్పపై విహరిస్తారని ఆలయ అర్చకులు శ్రీధరభట్టాచార్య తెలిపారు.



తెప్పపై విహరిస్తున్న ఆండాళ్ అమ్మవారు

మార్షల్ ఆర్ట్స్‌తో శారీరక దృఢత్వం

శ్రీకాళహస్తి: మార్షల్ ఆర్ట్స్‌తో శారీరక దృఢత్వం కలుగుతుందని తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో గురువారం కెనీషితో ర్యూ కరాటే డో ఇండియా ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ ఫీడింగ్ ఈయామి నేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ధనుష్ మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు కరాటేలో బెల్ట్ ఫీడింగ్ కార్యక్రమం చాలా ముఖ్యమన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత




బాధితురాలికి బీమా నగదు అందజేస్తున్న నాయకులు

దొరవారిసత్రం : దొరవారిసత్రం గ్రామానికి చెందిన పఠాన్ మౌలా(48) అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబానికి గురువారం వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయం రూ.10 వేలను వెల్ఫేర్ అసిస్టెంట్ చిన్నారావు, వైఎస్సార్ సీపీ నాయకుడు అనిల్ అందజేశారు. మిగిలిన మొత్తాన్ని బాధితురాలి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు.

అన్నదానం

కోట: అయ్యప్పస్వామి భక్త బృందం, శబరిమల అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో గురువారం కోట పట్టణంలోని సోమేశ్వరాలయంలో అన్నదానం చేశారు. అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని వేడుకగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అప్రమత్తంగా ఉండండి



తిప్పగుంటపాళెం వద్ద లోలెవల్ చప్టాను పరిశీలిస్తున్న ఎంపీడీవో తదితరులు

చిల్లకూరు : భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో వెంకటసూర్యసాయి తెలిపారు. ఆయన గురువారం తిప్పగుంటపాళెం సమీపంలోని కండలేరు క్రీక్ వద్ద ఉన్న ఉప్పుటేరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిస్తే ఉప్పుటేరుకు వరద నీరు ఎక్కువగా వస్తుందని తెలిపారు. తద్వారా ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో గ్రామాలకు దూరంగా వెళ్లకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

గుంతలమయమైన రోడ్లు





చవటకండ్రిగ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గం, ఉచ్చూరు గ్రామంలోని రోడ్డు దుస్థితి

దొరవారిసత్రం : మండలంలో నాలుగు రోజుల నుంచి వర్షం కురుస్తుండడంతో పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలమయమయ్యాయి. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉచ్చూరు, చవటకండ్రిగ, కరటాముడి, కల్లూరు, వేణుంబాకం గ్రామాలకు వెళ్లే రోడ్లు దెబ్బతిన్నాయి. కట్టువాపల్లి, పూలతోట, శ్రీధనమల్లి, వేణుంబాకం తదితర గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని వీధులు రొచ్చు రొచ్చుగా మారాయి.

యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

సూళ్లూరుపేట : మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో గురువారం యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కానూరు ప్రభాకర్, జిల్లా గౌరవాధ్యక్షుడు కే.శేఖర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులుగా బొబ్బిలి చంద్రశేఖర్, అధ్యక్షుడిగా నగరం రామ్మూర్తి, అసోసియేట్ అధ్యక్షులుగా పీ హజరత్‌బాబు, గాలి ఉషారాణి, ప్రధాన కార్యదర్శిగా చేని జనార్దన్, కోశాధికారిగా సీహెచ్ సుధాకర్, ఎనిమిది మందిని కార్యదర్శులుగా, ఏడుగురు జిల్లా కౌన్సిలర్స్‌గా, ఆడిట్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కష్టపడితే ఉన్నత స్థానం

కోట: విద్యార్థి దశలో కష్టపడితే భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని చేరుకోవచ్చని కేఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ నరేంద్ర తెలిపారు. విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో గురువారం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్స్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఫైనాన్షియల్ స్టడీస్‌పై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామక్రిష్ణారెడ్డి, కోఆర్డినేటర్ రాజేష్, అధ్యాపకులు కస్తూరయ్య, గాది శ్రీనివాస్, సుజిత పాల్గొన్నారు.

నేడు పునబాకలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..

పెళ్లకూరు: మండలంలోని పునబాకలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేష్‌బాబు తెలిపారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు, పార్టీ కార్యకర్తలు తప్పక హాజరుకావాలని కోరారు.

మహానంది విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

వరదయ్యపాళెం: స్థానిక జ్ఞానప్రసూనాంబిక సమేత త్రయంబకేశ్వరాలయంలో ఆలయ రాజగోపురం ఎదురుగా మహానందీశ్వరుని విగ్రహ ఏర్పాటుకు గురువారం శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. సప్తగిరి గ్రామీణ బ్యాంకు విశ్రాంత చీఫ్ మేనేజర్ బొప్పన మోహనమురళీ, శాంతి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రాజేంద్రప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నిర్మల్ కుమార్, హరికృష్ణ, చంద్రబాబు, వైస్ ఎంపీపీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



త్రయంబకేశ్వరాలయంలో భూమిపూజ చేస్తున్న మోహనమురళీ, శాంతి దంపతులు